**Publication :** Vaartha

**Region :** Hyderabad

**Date :** Feb 14, 2011



 

# 'పిల్లల మనసులను గాయపరచకండి'

**సికింద్రాబాద్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:** తల్లిదండ్రుల బోధనలకు అనుగుణంగానే చిన్నారుల ప్రవర్తన ఆధారపడి ఉంటుందని అపోలో వెల్‌నెస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ సవితడేట్ మినన్ అభిప్రాయపడ్డారు. సెక్సిరోడ్‌లో ఆదివారం ఐ డిస్కవరికి చెందిన ఎక్స్‌సీడ్ ఫౌండేషన్ ఫర్ లైఫ్ ఆధ్వర్యంలో హైట్ ఆఫ్ టుమారో (రేపటి చిన్నారు) అనే అంశంపై ఒక సదస్సు జరిగింది. నగరానికి చెందిన పిల్లలు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సవిత మాట్లాడుతూ తల్లిదండ్రులు విద్యార్థుల ప్రతిభ, తెలివితేటలకు ప్రోగ్రెస్ కార్డే కొలమానంగా భావిస్తున్నారన్నారు. ఇది సరైన పద్ధతికాదని, చిన్నారుల మనస్సులోని అంశాలను గుర్తించాలన్నారు. పుట్టినప్పటి నుంచి పిల్లలకు తల్లిదండ్రుల ఆధారమన్నారు. వారి బోధన, పనితీరు పిల్లల భవిష్యత్‌కు దారి చూపుతాయన్నారు. పేరెంట్స్, ఉపాధ్యాయులు, సమాజం మూడు అంశాలు బాలల జీవితాలను ప్రభావితం చేస్తాయని పేర్కొన్నారు. జీవితంలో అధిక సమయం పిల్లలు చదువుకునే పాఠశాలల్లో గడుపుతారని, తద్వారా వారి వల్ల పొందిన స్ఫూర్తి భవిష్యత్‌లో విద్యార్థుల ప్రగతికి తోడ్పతాయన్నారు. అదే విధంగా తల్లిదండ్రులు తరచుగా పిల్లలోని లోటు పాట్లను ఎత్తిచూపుతు వారి మనసులను గాయపరచవద్దని, వైఫల్యాలు, కష్టాల నుంచి ఉన్నత ఫలితాలు వస్తాయని చిన్నారులకు బోధించాలన్నారు. కార్యక్రమంలో ఐడిస్కవరి ఎక్స్‌సీడ్ ఫౌండేషన్ ఫర్ లైఫ్ ఎండి అశిష్ తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో ప్రసంగిస్తున్న డాక్టర్ సవిత డేట్ మినన్